# ప్రజలే నా బలం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- సోషల్ మీడియా వారియర్స్ నియోజకవర్గ సమావేశం



సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ విజయ్ఆనంద్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



పాల్గొన్న సోషల్ మీడియా వారియర్స్

బెల్లంపల్లి, అక్టోబర్ 19: నిరంతరం ప్రజల మధ్య ఉండే తనకు ప్రజలే తన బలమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలోని ఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బెల్లంపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ వెంకటేశ్ నేతకాని, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ విజయ్ ఆనంద్‌తో కలిసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో డబ్బుల సంచులతో వచ్చే నాయకులపై విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. 365 రోజులు, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని తనను ఆదరించాలని కోరారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, తనను ప్రజలు ఆశీర్వదించే విధంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసే తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తొమ్మిదేండ్లుగా చేసిన అభివృద్ధిని ఇంటింటా తెలియజేయాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను అందరికీ వివరించాలని తెలిపారు. ఎంపీ వెంకటేశ్ నేతకాని మాట్లాడుతూ ఎన్నికల్లో చిన్నయ్యను గెలుపు నిర్ణయించే శక్తి సోషల్ వారియర్స్‌దేనని, ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ విజయ్ ఆనంద్ మాట్లాడుతూ సోషల్ మీడియాను ఏ విధంగా వినియోగించుకోవాలో వారియర్స్‌కు దిశానిర్దేశం చేశారు. బీజేపీ పార్టీ అవసరం లేని విషయాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నదని సమర్థవంతంగా ఎదుర్కోవాలని వివరించారు. అత్యంత దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 60 ఏండ్ల పాలనతో తెలంగాణను ఆగం చేసిందన్నారు. ప్రతిపక్షాలకు ఎందుకు ఓటు వేయద్దో ప్రజలకు సమగ్రంగా వివరించాలని వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ అని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రతిపక్షాలు బెల్లంపల్లిలో మహిళను అడ్డం పెట్టుకుని ఆంధ్ర రాజకీయాలు చేశారని ఆరోపించారు. గడ్డం వినోద్ సోషల్ మీడియాలో అశ్లీల చిత్రాలు పోస్టు చేసి అభాసుపాలైనప్పుడే ఆలస్యమైన ధర్మం గెలుస్తుందనే విషయం స్పష్టం అయిందని వివరించారు. చిన్నయ్య గెలుపునకు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే మూడవ సారి కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత సోషల్ వారియర్స్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన సోషల్ మీడియా వారియర్స్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

- 'జువ్వియ్యలో..' బతుకమ్మ పాట సీడీ ఆవిష్కరణ



బతుకమ్మ పాటను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జన్నారం, అక్టోబర్ 19 : జన్నారం మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 2023 సంవత్సరంలో నూతనంగా రూపొందించిన 'జువ్వియ్యాలో' అనే బతుకమ్మ పాటను ఎమ్మెల్సీ కల్వకుంట కవిత హైదరాబాద్‌లో విడుదల చేసినట్లు తెలిపారు. బతుకమ్మ పాటను చిత్రీకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్‌కుమార్, ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన 'ఓపెన్' పరీక్షలు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. పదవ తరగతిలో 53 మందికిగాను 38 మంది విద్యార్థులు హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్‌లో 32 మంది విద్యార్థులకుగాను 23 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను డీఈవో యాదయ్య తిరిగి పరిశీలించారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఇంటింటా ప్రచారంలో మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 19: అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో తమను ఆదరించాలని ఓటర్లను మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు కోరారు. ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా గురువారం మంచిర్యాల పట్టణంలోని 22వ వార్డు పద్మశాలీ కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. మంచిర్యాల పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు కృషి చేశానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా ఉందని తెలిపారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు రకరకాల మాటలు చెబుతారని, వారికి ఓటేస్తే ఒరిగేదేమీ ఉండదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.



లక్షెట్టిపేట : ఏఎంసీ డైరెక్టర్‌ను ప్రసాద్‌కు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్ మహేశ్వరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన ఏఎంసీ డైరెక్టర్..**

లక్షెట్టిపేట, అక్టోబర్ 19: లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల ప్రసాద్ గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో స్థానిక నాయకుడు పీఎస్సార్ నియంత ధోరణి నచ్చక పార్టీని వీడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ లక్షెట్టిపేట మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఇటిక్యాల పీఏసీఎస్ చైర్మన్ గోళ్ల కాంతయ్య, సొసైటీ డైరెక్టర్ శ్రీకర్, బియ్యాల సుధాకర్ తదితరులున్నారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి




బాబుల్‌గూడలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

జైనూర్, అక్టోబర్ 19: ఆసిఫాబాద్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే లక్ష్యం కృషి చేస్తానని ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండల బాబుల్‌గూడ, కర్ణంగూడ, మాన్కుగూడ, హనుమాన్‌గూడ, కొల్లాంగూడ, పాట్నాపూర్ గ్రామాల్లో గురువారం ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ప్రచార కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు అనేక పథకాలు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తుండగా కొత్త మ్యానిఫెస్టోలో వాటిని 16 వేలకు పెంచుతామని ప్రకటించడం హర్షదాయకమన్నారు. కల్యాణ లక్ష్మి పథకం కింద రెండు లక్షలు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు వివరించారు. సౌభాగ్యలక్ష్మి పథకం కిందా ప్రతి పేద మహిళకూ 3,000 రూపాయలు, దివ్యాంగులకు 6,000 చెల్లిస్తామని ప్రకటించినట్లు చెప్పారు. పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికీ 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తూ పేదలకు భరోసానిస్తున్నదని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని, ఆసుపత్రిలో గర్భిణులకు కేసీఆర్ కిట్ ఇవ్వడంతో పాటు మహిళలకు నేరుగా ఇంటికి చేరుకునేందుకు అంబులెన్స్ సదుపాయం కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సర్కార్ దవాఖానలో ప్రసవం అయిన బాలింతలకు ఆడబిడ్డ పుడితే 13,000, మగ బిడ్డకు 12,000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అనంతరం కొలాంగూడ, బాబుల్‌గూడ, గ్రామాల్లో కొలాం పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రతి కుటుంబానికీ ఒక పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, వైస్ ఎంపీపీ చెర్లే లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుమ్ర భగవంతరావు, స్థానిక ఎంపీటీసీ ఆత్రం జుగాదిరావ్, సర్పంచులు పెందుర్ లక్ష్మణ్, పార్వతి, లక్ష్మణ్, శ్యాంరావు, బీఆర్ఎస్ నాయకులు ముండే సతీష్, అజ్జులల, గ్రామ పటేల్ గేడం చందు పటేల్, కర్ణంగూడ దేవ్‌షావ్, సిడాం ముత్త, బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- ముంజంపల్లి, సులుగుపల్లికి చెందిన 80 మందిని పార్టీలోకి ఆహ్వానించిన సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూర్, అక్టోబర్ 19 : మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు, పురుషుల గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా సులుగుపల్లికి చెందిన ముఖ్య నాయకుడు కొడ్ప విశ్వేశ్వర్ తన అనుచరులు 30 మందితో సహా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరడంతో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో విశ్వేశ్వర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో మండలంలోని మారుమూల గ్రామాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణాలు జరిగి రవాణా సౌకార్యం మెరుగు పడినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో అభివృద్ధికి నోచుకోని మా పల్లెల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోనప్ప కృషి ద్వారా కేసిఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి తమకు అన్నివిధాల అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను భారీ మెజారిటీతో గెలిపించేందుకు తాము కృషి చేస్తామని విశ్వేశ్వర్‌తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిడం సకారాం, డోకె వెంకన్న, బషారత్ ఖాన్, గజం అశోక్, చాపిలే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.